ఘటనా స్థలంలో మృతి చెందిన మహిళ, చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న మరో మహిళ

ఆటోను ఢీకొన్న ఆర్టీసీ అద్దె బస్సు

ఇద్దరు మహిళలు మృతి.. ఒకరికి స్వల్ప గాయాలు

కాశీబుగ్గ, జనవరి 18: వరంగల్ 3వ డివిజన్ ఆరెపల్లి-ములుగురోడ్డులోని జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ కళాశాల ఎదుట శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి చెందారు. ఆటో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఎనుమాముల పోలీసుల కథకం ప్రకారం.. కరీమాబాద్‌కు చెందిన గండ్రాతి కనకలక్ష్మి(67), భూపతి సాంబలక్ష్మి(65) చీపురుకట్టల వ్యాపారం చేస్తున్నారు. అదే ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ పూదరి భూమయ్యతో కలిసి ములుగుకు వెళ్లారు. అనంతరం చీపురుకట్టలను ఆటోలో లోడ్ చేసుకొని వరంగల్‌కు బయల్దేరారు. ఈ క్రమంలో ఆరెపల్లిలోని జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ కళాశాల వద్దకు చేరుకోగానే హనుమకొండ నుంచి భూపాలపల్లికి వెళ్తున్న ఆర్టీసీ అద్దె బస్సు ఎదురుగా వస్తున్నఆటోను ఢీకొట్టింది. దీంతో కనకలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. సాంబలక్ష్మిని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆటో డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డాడు. కనకలక్ష్మి కుమారుడు గండ్రాతి రవి ఫిర్యాదు మేరకు ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ రాజబాబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆలె రాఘవేందర్ తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

సంగెం, జనవరి 18: చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆశాలపల్లికి చెందిన బండి యాకయ్య(70) సైకిల్‌పై వెళ్తూ కింద పడిపోయాడు. వెంటనే అతడిని దవాఖానకు తరలించి వైద్యం అందించారు. అయినా అతడి ఆరోగ్యం బాగాలేక ఇంట్లో చిరాకుగా ఉండేవాడు. మనస్థాపానికి గురైన యాకయ్య ఈ నెల 15న ఉరేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య బుచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

గీసుగొండ, జనవరి 18: గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. చాగంటి శ్రీనాథ్ తన కుటుంబంతో కలిసి సంక్రాంతి పండుగకు అత్తగారి ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలో విద్యుదాఘాతంతో ఇంట్లోని సామగ్రితోపాటు రూ. 2 వేల నగదు కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. సుమారు రూ. 2 లక్షల ఆస్తినష్టం జరిగిందని బోరున విలపించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

నర్సంపేట, జనవరి 18: మండలంలోని రాజేశ్వర్‌రావుపల్లి, చంద్రయ్యపల్లి, భాంజీపేట జడ్పీ, ప్రాథమిక పాఠశాలల్లో శనివారం ఎంఈవో కొర్ర సారయ్య మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే, రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.

ఇంటర్‌సిటీ హాల్టింగ్ పొడిగింపు

నెక్కొండ, జనవరి 18: నెక్కొండ రైల్వేస్టేషన్‌లో ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు హాల్టింగ్‌ను మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నెక్కొండలో రైల్వే అవేర్‌నెస్ కమిటీ కన్వీనర్ గోరంటల వెంకటనారాయణ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పక్షాల నాయకులు కలిసికట్టుగా ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ శాశ్వత హాల్టింగ్ కోసం నిత్యం ప్రయాణికుల సంఖ్యను పెంచేందుకు ప్రయత్నిస్తున్నారు. నాయకుల విజ్ఞప్తి మేరకు మరో ఆరు నెలలు పొడిగించారు.

చైనా మాంజాతో ఒకరికి గాయం

నర్సంపేట, జనవరి 18: చైనా మాంజా మెడకు తాకడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన ఘటన పట్టణంలో జరిగింది. బీహార్‌కు చెందిన గులాం ముస్తఫా మహేశ్వరం శివారులోని మదర్సా ఉర్దూ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. శనివారం నర్సంపేట శివారు సర్వాపురంలోని అజీరబేగం ఇంట్లో కొందరు ముస్లిం విద్యార్థులకు ఖురాన్ బోధించి బైక్‌పై తిరిగి వస్తున్నాడు. యూటర్న్ తీసుకుంటున్న ముస్తఫా మెడకు చైనా మంజా తాకింది. దీంతో మెడకు తీవ్ర గాయం కావడంతో పట్టణంలోని ఓ ప్రైవేటు దవాఖానకు తలించారు.

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం

టాస్ వేస్తున్న మేయర్ సుధారాణి

వరంగల్, జనవరి 18: క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గిస్తాయని మేయర్ గుండు సుధారాణి అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా కార్పొరేషన్ ఉద్యోగులకు రెడ్డిపురంలోని టీవీఎస్ఎస్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన క్రీడా పోటీలను కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ నెల 24 వరకు బల్దియా ఉద్యోగులు, కార్పొరేటర్లకు క్రీడలు క్రికెట్, చెస్, బ్యాడ్మింటన్‌తోపాటు ఇతర క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, పీఆర్‌వో అయూబ్ అలీ, డీఎఫ్‌వో శంకర్ లింగం, బయాలజిస్ట్ మాధవరెడ్డి, ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీంద్ర రాడేకర్, హార్టికల్చర్ అధికారులు రమేశ్, లక్ష్మారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్ పాల్గొన్నారు.

ఆలయంలో మౌలిక వసతులు కల్పించాలి

వరంగల్, జనవరి 18: వెయ్యి స్తంభాల ఆలయంలో మౌలిక వసతులు కల్పించాలని ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. శనివారం కుడా కార్యాలయంలో చైర్మన్‌ను కలిసిన గంగు ఉపేంద్ర శర్మ ఆలయం ముందు భాగంలో పార్కింగ్ కోసం స్థలం సేకరించాలని కోరారు. స్పందించిన చైర్మన్ త్వరలోనే డీపీఆర్‌ను రూపొందించి ఎంపీ కావ్యకు అందజేస్తామన్నారు.

సర్వేలో సమగ్ర సమాచారం సేకరించాలి

వరంగల్, జనవరి 18: రేషన్ కార్డుల సర్వేలో దరఖాస్తుదారుల నుంచి సమగ్ర సమాచారం సేకరించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం 32వ డివిజన్ ఎస్ఆర్ఆర్‌తోటలో కొనసాగుతున్న సర్వేను పరిశీలించారు. తప్పులు లేకుండా సమాచారాన్ని అన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే, అండర్ రైల్వేగేట్ ప్రాంతం ఉర్సులోని హజరత్ మాషూక్ రబ్బానీ ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ మరుపల్ల రవి, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్, ఈఈలు శ్రీనివాస్, మహేందర్, ఫీఠాధిపతులు నవీద్ బాబా, ఉబేద్‌బాబా పాల్గొన్నారు. అంతే కాకుండా కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం కింది భాగంలో ఉన్న షట్టర్ల అద్దె వేలం ఈ నెల 23న నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఆస్తుకిగల వ్యాపారులు ఈ నెల 22లోగా దరఖాస్తు రుసుంతోపాటు రూ. 25 వేల డీడీ చెల్లించాలని కోరారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

నర్సంపేట, జనవరి 18: ఆరో తరగతిలో ప్రవేశం కోసం శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్(బాలుర)లో 264 మందికి 234, జడ్పీహెచ్ఎస్(బాలికల)లో 246 మందికి 213, మోడల్ స్కూల్‌లో 288 మందికి 250 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రేపటి నుంచి కాజీపేట-విజయవాడ పుష్‌పుల్ రైళ్లు రద్దు

కాజీపేట, జనవరి 18: కుంభమేళ రైళ్ల రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే అధికారులు కాజీపేట-విజయవాడ పుష్‌పుల్ రైళ్లను రేపటి నుంచి రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు గమనించాలని కోరారు.

SANKRANTI BLOCK BUSTER
విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
మీరజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
లక్ష్మీనరసింహా - మియాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
PVR గలేరియా - పంజాగుట్ట
ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
CCPL - మల్కాజ్‌గిరి
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
మంత్రామాల్ - అత్తాపూర్
టివోలి - సికింద్రాబాద్
సుధ - శాలిబండ
శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
షా కాంప్లెక్స్ - చింతల్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ప్లాటినమ్ - అమీర్‌పేట్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి.మాల్ - కాచిగూడ
ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ
సినీమార్ట్ - ఆర్.సి.పురం
అశోక ఎ/సి - వై.జంక్షన్
జెపి ఎ/సి - చందానగర్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

THE KING OF SANKARANTHI
BLOCK BUSTER HUNTING
విజయవంతమైన 2వ వారం

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
మీరజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
లక్ష్మీనరసింహా - మియాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
PVR గలేరియా - పంజాగుట్ట
ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
CCPL - మల్కాజ్‌గిరి
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
మంత్రామాల్ - అత్తాపూర్
టివోలి - సికింద్రాబాద్
సుధ - శాలిబండ
శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
షా కాంప్లెక్స్ - చింతల్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ప్లాటినమ్ - అమీర్‌పేట్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి.మాల్ - కాచిగూడ
ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ
సినీమార్ట్ - ఆర్.సి.పురం
అశోక ఎ/సి - వై.జంక్షన్
జెపి ఎ/సి - చందానగర్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

BLOCK BUSTER PONGALUU
నేడే చూడండి

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC CINEMAS యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
Dolby Atmos 4k Laser Projection
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
మీరజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
లక్ష్మీనరసింహా - మియాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
PVR గలేరియా - పంజాగుట్ట
ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
CCPL - మల్కాజ్‌గిరి
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
మంత్రామాల్ - అత్తాపూర్
టివోలి - సికింద్రాబాద్
సుధ - శాలిబండ
శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
షా కాంప్లెక్స్ - చింతల్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ప్లాటినమ్ - అమీర్‌పేట్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి.మాల్ - కాచిగూడ
ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ
సినీమార్ట్ - ఆర్.సి.పురం
అశోక ఎ/సి - వై.జంక్షన్
జెపి ఎ/సి - చందానగర్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో